క్లుప్తంగా

పరీక్ష సామగ్రి అందజేత



పరీక్ష సామగ్రితో విద్యార్థులు

రాజవొమ్మంగి: బోర్నగూడెం బాలుర ఆశ్రమోన్నత పాఠశాలలో 91 మంది విద్యార్థులకు అదే పాఠశాలకు చెందిన ఉపాధ్యాయుడు కోటేశ్వరరావు తన సొంత నిధులతో పరీక్ష సామగ్రిని శుక్రవారం అందజేశారు. ఉపాధ్యాయుడి సేవలను విద్యార్థులు తల్లిదండ్రులు, గ్రామస్తులు తదితరులు అభినందించారు.

76 మందికి కంటి వైద్య పరీక్షలు

రాజవొమ్మంగి: మండలంలోని జడ్డంగి సెయింట్ పీటర్స్ లూథరన్ చర్చ్ ప్రాంగణంలో శుక్రవారం ఉచిత కంటి వైద్య శిబిరాన్ని నిర్వహించారు. జీసస్ మినిస్ట్రీస్, విజయ ఫౌండేషన్ (ఏలేశ్వరం) వ్యవస్థాపకులు డాక్టర్ ఎస్.విజయబాబు ఆధ్వర్యంలో జరిగిన ఈ శిబిరంలో 76 మంది కంటి వైద్య పరీక్షలు చేశారు. ఆఫ్తాలమిస్ట్ డాక్టర్ అమృత్‌లాల్ రోగులను పరీక్షించి 12 మందికి శస్త్ర చికిత్స అవసరమున్నట్టు గుర్తించారు. వారిని పిఠాపురంలోని సీఎంసీకు రిఫర్ చేశామన్నారు. పాస్టర్ ప్రవీణ్ పర్యవేక్షించారు.

త్రుటిలో తప్పిన ప్రమాదం

గూడెంకొత్తవీధి: రింతాడ వద్ద గురువారం అర్ధరాత్రి రోడ్డు ప్రమాదం చోటు చేసుకుంది. జాతీయ రహదారిపై ఒక లారీ, బొలేరో వాహనం ఢీకొని బోల్తాపడ్డాయి. ఈ ప్రమాదంలో ఎవరికీ గాయాలు కాలేనట్టు స్థానికులు చెప్పారు. జాతీయ రహదారి నిర్మాణంలో భాగంగా ఒక వైపు పిక్కరాయి వేయగా దానిపై వెళుతున్న వాహనాలు అదుపు తప్పి బోల్తాపడ్డాయి. నిర్మాణాలు జరుగుతున్న ప్రాంతంలో ప్రమాద హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేయాలని పలువురు వాహనచోదకులు కోరుతున్నారు.

విద్యార్థుల ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ

జి.మాడుగుల: స్థానిక ప్రభుత్వ గిరిజన సంక్షేమ బాలుర ఆశ్రమోన్నత పాఠశాలలో 8వ తరగతి చదువుతున్న పాలికి అనిల్ అనే విద్యార్థి గత 25న పాఠశాల యాజమాన్యం అనుమతి లేకుండా పాలమామిడి పంచాయతీలో స్వగ్రామం చీకుంబందకు వెళ్లి, అనారోగ్యానికి గురైనట్టు విద్యార్థి తండ్రి చెప్పారని హెచ్‌ఎం ప్రదీప్‌చంద్ర తెలిపారు. పీహెచ్‌సీ వైద్యులు విద్యార్థి అనిల్‌ను పీహెచ్‌సీ వైద్యాధికారి రవిచంద్రశేఖర్ వైద్య పరీక్షలు నిర్వహించి, మెరుగైన వైద్యం కోసం పాడేరు ఆస్పత్రికి తరలిస్తామన్నారు. ఈ సందర్భంగా పలువురు అధికారులు మాట్లాడుతూ విద్యార్థుల ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ కనబర్చాలని చెప్పారు.

మారేడుమిల్లి: వేటుకూరు ఆశ్రమ పాఠశాలలో ఏడో తరగతి చదువుతున్న గిరిజన విద్యార్థిని బి.సుబ్బలక్ష్మీ వాంతులు, విరేచనాలతో తీవ్ర అస్వస్థతకు గురైయింది. పాఠశాల సిబ్బంది బాలికను మారేడుమిల్లి పీహెచ్‌సీకి తరలించగా ప్రాథమిక చికిత్స అనంతరం మెరుగైన వైద్యం కోసం రంపచోడవరం ఏరియా ఆస్పత్రికి తరలించారు.

ప్రజారోగ్యానికి ప్రభుత్వం పెద్దపీట



దుచ్చరిపాలెంలో రోగులను పరీక్షిస్తున్న వైద్యసిబ్బంది

గూడెంకొత్తవీధి/వై.రామవరం/వీఆర్‌పురం: జీకే వీధి మండలంలోని రింతాడ పంచాయతీ పరిధిలోని దుచ్చరిపాలెం, వై.రామవరం మండలం బండిగడ్డ, వీఆర్ పురం మండలం సోముంగూడెంలలో శుక్రవారం జగనన్న ఆరోగ్య సురక్ష వైద్య శిబిరాలను నిర్వహించారు. రోగులకు వైద్య పరీక్షలు చేసి మందులు అందజేశారు.ఎంపీపీ బోయిన కుమారి, జెడ్పీటీసీ సభ్యుడు శివరత్నం తదితరులు మాట్లాడుతూ ప్రజారోగ్యానికి ప్రభుత్వం పెద్దపీట వేసింది, అనేక కార్యక్రమాలు నిర్వహించి, ప్రజల చెంతకే వైద్య సేవలందిస్తోందన్నారు. సర్పంచ్ బొబ్బిలి లక్ష్మి, జిల్లా ఎస్టీ సెల్ అధ్యక్షుడు లక్ష్మణ్, ఎంపీటీసీ సభ్యురాలు కాసులమ్మ , వైద్యాధికారులు పద్మావతి, రమేష్, వినయ్‌కుమార్,చిన్నారావు, నరేంద్ర, వైద్యులు మహేష్, స్వాతి, పార్వతీ తదితరులు వైద్య సేవలందించారు.

గ్రామాల్లో ఫ్యామిలీ డాక్టర్ సేవలు

రాజవొమ్మంగి/గంగవరం: రాజవొమ్మంగి మండలం అప్పలరాజుపేట, గంగవరం మండలం కొత్తాడలో ఫ్యామిలీ డాక్టర్ కార్యక్రమం ద్వారా వైద్యులు గ్రామస్తులకు వైద్యపరీక్షలు చేసి ముందులు అందజేశారు. వైద్యాధికారులు సుష్మా, సాయిరతన్, సిబ్బంది తదితరులు సేవలందించారు.



రంపచోడవరంలో పరీక్షా కేంద్రాన్ని పరిశీలిస్తున్న ఐటీడీఏ పీవో సూరజ్‌గనోరే



చింతపల్లిలో పరీక్షా కేంద్రం వద్ద భద్రతను పరిశీలిస్తున్న ఏఎస్పీ ప్రతాప్ శివకిశోర్



అనంతగిరిలో పరీక్ష రాసేందుకు వెళ్తున్న విద్యార్థినులు



పెదబయలులో హాల్ టికెట్లు పరిశీలించి విద్యార్థులను లోపలికి పంపుతున్న సిబ్బంది

ప్రశాంతంగా ఇంటర్ పరీక్షలు



ముంచంగిపుట్టు పరీక్షా కేంద్రం వద్ద రూమ్ నెంబర్ చూసుకుంటున్న విద్యార్థులు



జీకే వీధిలో పరీక్షల నిర్వహణను పరిశీలిస్తున్న సీఐ అప్పలనాయుడు, ఎస్ఐ అప్పలసూరి



అడ్డతీగల ప్రభుత్వ జూనియర్ కళాశాల పరీక్షా కేంద్రం వద్ద విద్యార్థులు



రాజవొమ్మంగిలోని పరీక్షా కేంద్రాన్ని పరిశీలిస్తున్న సీఐ సన్యాసినాయుడు, డీటీ సత్యనారాయణ

అనంతగిరి: జిల్లా వ్యాప్తంగా ఇంటర్ పరీక్షలు తొలి రోజు శుక్రవారం ప్రశాంతంగా జరిగాయి. పరీక్షా కేంద్రాల్లో అన్ని సౌకర్యాలు కల్పించారు. సీసీ కెమెరాలు పర్యవేక్షణ, గట్టి బందోబస్తు నడుమ ఇంటర్ ప్రథమ సంవత్సరం పరీక్ష జరిగింది. పరీక్ష కేంద్రాల వద్ద 144 సెక్షన్ అమలు చేశారు. అనంతగిరిలో స్థానిక ప్రభుత్వ జూనియర్ కాలేజీ, కొత్తూరు కేజీబీవీ నుంచి 169 మంది విద్యార్థులకు గాను 158 మంది హాజరైనట్టు ప్రిన్సిపాల్ అనిల్ చెప్పారు.

మంచి ఫలితాలు సాధించాలి: ఐటీడీఏ పీవో సూరజ్ గనోరే

రంపచోడవరం: ఏజెన్సీ ప్రాంత విద్యార్థులు ఇంటర్‌లో మంచి ఫలితాలు సాధించాలని రంపచోడవరం ఐటీడీఏ పీవో సూరజ్‌గనోరే అన్నారు. రంపచోడవరంలోని వివిధ ఇంటర్ పరీక్ష కేంద్రాలను పీవో శుక్రవారం సందర్శించారు. స్థానిక గురుకుల కళాశాల, ప్రభుత్వ జూనియర్ కళాశాల, ప్రభుత్వ ఉన్నత పాఠశాలలోని పరీక్ష కేంద్రాలనుఆయన పరిశీలించారు.

ఈ సందర్భంగా ఐటీడీఏ పీవో సూరజ్ గనోరే మాట్లాడుతూ పరీక్ష కేంద్రాల్లో సదుపాయాలు, పర్యవేక్షణపై సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. విద్యార్థి దశలో ఇంటర్మీడియట్ విద్య ప్రధానమైంది, విద్యార్థులు బాగా చదివి మంచి ఫలితాలు సాధించాలని ఆకాంక్షించారు.



సీలేరులో కళాశాల ప్రాంగణం వద్ద ఉన్న విద్యార్థులు

పరీక్షలు శ్రద్ధగా రాయాలి: ఏఎస్పీ ప్రతాప్ శివ కిశోర్

చింతపల్లిరూరల్: మండల కేంద్రంలో ఏపీఆర్, ప్రభుత్వ జూనియర్ కళాశాల కేంద్రాలుగా జరిగిన ఇంటర్ పరీక్షకు 625 మంది విద్యార్థులకు గాను 560 మంది హాజరైనట్టు ప్రిన్సిపాళ్లు రామేశ్వరం, శివకుమార్‌లు చెప్పారు. ఆయా పరీక్ష కేంద్రాలను ఏఎస్పీ ప్రతాప్ శివ కిశోర్ తనిఖీ చేశారు. పరీక్షా కేంద్రాల వద్ద ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా భద్రత పటిష్టం చేసినట్టు ఆయన తెలిపారు.విద్యార్థులు పరీక్ష బాగా రాయాలని ఆకాంక్షించారు. సీఐ రమేష్, ఎంపీడీవో వీరసాయిబాబు తదితరలున్నారు.

హుకుంపేట: స్థానిక జూనియర్ కళాశాలతో పాటు కేజీబీవీ, పలు ప్రైవేట్ కాలేజీల్లో జరిగిన పరీక్షకు 367 మందికి 320 మంది హాజరైనట్టు ప్రభుత్వ జూనియర్ కాలేజీ ప్రిన్సిపాల్ కొట్టగుళ్లి సింహాచలం నాయుడు చెప్పారు.

పెదబయలు: ఏపీ గురుకుల రెసిడెన్షియల్ బాలుర కళాశాల కేంద్రంగా జరిగిన పరీక్షకు 239 మంది విద్యార్థులకు గాను 229 మంది హాజరైనట్టు సెంటర్ చీఫ్ సూపరింటెండెంట్ కె.ఈశ్వరమ్మ తెలిపారు. ఎస్ఐ మనోజ్‌కుమార్ ఆధ్వర్యంలో బందోబస్తు ఏర్పాటుచేశారు.

ముంచంగిపుట్టు: మండల కేంద్రంలో జరిగిన పరీక్షకు 304 మందికి విద్యార్థులకు గాను 271 మంది హాజరైనట్టు సెంటర్ చీఫ్ సూపరింటెండెంట్ డి.శ్రావణ్‌కుమార్, డీవో వి.కిరణ్‌లు తెలిపారు.

గూడెంకొత్తవీధి: ఏపీ గురుకుల బాలికల పాఠశాల కేంద్రంగా జరిగిన పరీక్షకు 202 మంది హాజరైనట్టు ప్రిన్సిపాల్ జయలక్ష్మి చెప్పారు. సీఐ అప్పలనాయుడు, ఎస్ఐ అప్పలసూరి పరీక్ష నిర్వహణను పరిశీలించారు.

సీలేరు: స్థానిక జూనియర్ కళాశాల కేంద్రంగా జరిగిన పరీక్షకు 66 మందికి విద్యార్థులకు గాను 60 మంది హాజరైనట్టు ప్రిన్సిపాల్ సాయిరాం చెప్పారు.

అడ్డతీగల: ప్రభుత్వ జూనియర్ కాలేజీ కేంద్రంగా జరిగిన పరీక్షకు 307 మంది విద్యార్థులకు గాను 257 మంది, ఒకేషనల్ పరీక్షలకు 202 మంది విద్యార్థులకు గాను 158 మంది, గురుకుల కళాశాల సెంటర్‌లో జరిగిన పరీక్షకు 257 మంది విద్యార్థులకు గాను 240 మంది హాజరైనట్టు సెంటర్ చీఫ్ సూపరింటెండెంట్ షేక్ మదీనా చెప్పారు.

మారేడుమిల్లి: స్థానిక గిరిజన సంక్షేమ గురుకుల బాలురు జూనియర్ కళాశాల సెంటర్‌గా జరిగిన పరీక్షలో 310 మంది విద్యార్థులకు అందరూ హాజరైనట్టు ప్రిన్సిపాల్ సత్యనారాయణ చెప్పారు.

వీఆర్ పురం: స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాలలో జరిగిన పరీక్షకు 77 మంది విద్యార్థులకు గాను 64 మంది హాజరైనట్టు ఇన్‌చార్జ్ ప్రిన్సిపాల్ పి.రాజ తెలిపారు.

రాజవొమ్మంగి: స్థానిక గిరిజన సంక్షేమ బాలికల గురుకుల జూనియర్ కళాశాల కేంద్రంగా జరిగిన పరీక్షకు 305 మంది విద్యార్థులకుగాను 292 మంది, ఒకేషనల్ కోర్సుకు సంబంధించి 20 మందికి అందరూ హాజరైనట్టు సెంటర్ చీఫ్ సూపరింటెండెంట్ సలోమి చెప్పారు. డిప్యూటీ తహసీల్దార్ సత్యనారాయణ, సీఐ సన్యాసినాయుడు, ఎస్ఐ వెంకయ్య పరీక్ష కేంద్రాన్ని పరిశీలించినట్టు చెప్పారు.

చింతూరు: స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాలలో జరిగిన పరీక్షకు 354 మంది విద్యార్థులకు గాను 331 మంది హాజరైనట్టు ప్రిన్సిపాల్ ఎలిజిబెత్ చెప్పారు.

కూనవరం: మండల కేంద్రంలో జరిగిన పరీక్షకు 259 మంది విద్యార్థులకు గాను 247 మంది హాజరైనట్టు ప్రిన్సిపాల్ ఎస్.శ్రీరామచంద్రమూర్తి చెప్పారు.

పల్స్‌పోలియోపై అవగాహన

వై.రామవరం: మండలంలోని చవిటిదిబ్బలులో శుక్రవారం జరిగిన కార్యక్రమంలో వైద్యాధికారి నరేంద్ర వైద్య సిబ్బందితో సమావేశం నిర్వహించా రు. ఆదివారం నిర్వహించనున్న పల్స్‌పోలియో కార్యక్రమంపై అవగాహన కల్పించారు. పీహెచ్‌సీ పరిధిలో 1307 మంది ఐదేళ్లలోపు పిల్లలున్నారని, వారందరికీ పోలియో చుక్కలు వేయాలని సూచించారు. వైద్యాధికారి దినేష్ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా రాజులబాబు పండగ

కొయ్యూరు: చీడిపాలెం పంచాయతీ సింగరంలో శుక్రవారం అడవి రాజులబాబు పండగను ఘనంగా నిర్వహించారు. ఏటా సింగవరం గ్రామస్తులు అంతా కలిసి పండగను నిర్వహిస్తారు. ఈ సందర్భంగా రాజులబాబు ఆలయం వద్ద ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం భారీ అన్నసమారాధన చేశారు. స్థానికులతో పాటు పరిసర ప్రాంతాల నుంచి భక్తులు వచ్చి ప్రసాదాన్ని స్వీకరించారు.

ఇళ్ల పట్టాల పంపిణీ



ఇంటి స్థల హక్కు పత్రాలు పంపిణీ చేస్తున్న సర్పంచ్ రవిశంకర్, గ్రామ సచివాలయ సిబ్బంది

పెదబయలు: మండలంలోని పర్రెడ గ్రామంలో శుక్రవారం ప్రభుత్వం అందించిన ఇళ్ల పట్టాలను సర్పంచ్ చెండా రవిశంకర్ అందజేశారు. ఆయన మాట్లాడుతూ 27 మంది లబ్ధిదారులకు గతంలో జారీ చేసిన ఇళ్ల స్థలాలకు పూర్తి హక్కులు కలిప్తూ గృహ హక్కు పత్రాలు అందించినట్టు చెప్పారు. ఇక్క పైసా ఖర్చులేకుండా ప్రభుత్వం రిజిస్ట్రేషన్ చేయించి ఇళ్ల పట్టాలు అందించినట్టు చెప్పారు. దీంతో లక్షలు విలువ గల స్థిరాస్థిని గిరిజనులకు ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి కల్పించడం హర్షణీయమన్నారు. రెండో విడతలో మరి కొంత మందికి వస్తుందన్నారు. రానున్న ఎన్నికల్లో వైఎస్సార్‌సీపీ ప్రభుత్వానికి మద్దతు తెలిపి గెలిపించాలని కోరారు. సచివాలయ కార్యదర్శి లలిత కుమారి, వీఆర్వో జోగారావు తదితరులు పాల్గొన్నారు.

గిరిజనుల కష్టాలు తీరాయి



రంపచోడవరంలో స్థానికులకు సంక్షేమ పథకాల బ్రోచర్‌ను అందజేస్తున్న రంపచోడవరం ఎమ్మెల్యే నాగులపల్లి ధనలక్ష్మి

రంపచోడవరం ఎమ్మెల్యే నాగులపల్లి ధనలక్ష్మి

రంపచోడవరం: ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పాలనలో గిరిజనులు కష్టాలు తీరాయని రంపచోడవరం ఎమ్మెల్యే నాగులపల్లి ధనలక్ష్మి అన్నారు. రంపచోడవరంలో సిరిగిందలపాడు, ఎస్టీ కాలనీ, గాంధీనగరంలో శుక్రవారం జరిగిన గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రతి గడపకు వెళ్లి ప్రభుత్వం అందించిన సంక్షేమ పథకాలను వివరించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే నాగులపల్లి ధనలక్ష్మి మాట్లాడుతూ జగనన్న ప్రభుత్వంలో ఏజెన్సీలో ఎన్నడూ లేని విధంగా సంక్షేమ పథకాలు అమలు జరిగాయన్నారు. ఏళ్ల తరబడి పోడు పట్టాలు కోసం ఎదురు చూసిన గిరిజన రైతులకు పట్టాలు ఇచ్చిన ఘనత సీఎం జగన్‌మోహన్‌రెడ్డికి దక్కుతుందన్నారు. రంపచోడవరంలో వైద్య సేవలు మెరుగుపరిచామన్నారు. అనేక గ్రామాల్లో రోడ్లు నిర్మాణం జరిగిందన్నారు. నాడు-నేడు ద్వారా పాఠశాలల్లో విద్యార్థులకు మౌళిక వసతుల కల్పన జరిగిందన్నారు. సచివాలయ వ్యవస్థ ద్వారా ప్రజల ముంగిటకు ప్రజా సేవలు అందుబాటులోకి వచ్చాయన్నారు. రానున్న ఎన్నికల్లో వైఎస్సార్‌సీపీకి ఓటు వేసి, జగన్‌మోహన్‌రెడ్డిని మళ్లీ ముఖ్యమంత్రిగా గెలిపించాలని కోరారు. ఎంపీపీ బందం శ్రీదేవి, జెడ్పీటీసీ సభ్యురాలు పండా వెంకటలక్ష్మి, సర్పంచ్ మంగా బొజ్జయ్య, వైస్ ఎంపీపీలు కొమ్మిశెట్టి బాలకృష్ణ, పండా కుమారి, ఎంపీటీసీ సభ్యులు ఉలవల లక్ష్మి, తుర్రం వెంకటేశ్వర్లుదొర, అన్నవరం దేవస్థానం డైరెక్టర్ కారుకోడి పూజ, మండల పార్టీ అధ్యక్షుడు జల్లేపల్లి రామన్నదొర, నాయకులు కె.రూతు, పి.రామకృష్ణదొర, బి.శేఖర్, చితుకులయ్యరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

రాయితీపై సోలార్ ప్యానల్స్



ఐపీవో ఉపేంద్ర

ముంచంగిపుట్టు: ప్రధాన మంత్రి సూర్యఘర్ ముఫ్త్ బిజిలీ యోజన పథకం కింద ప్రతి ఇంటికి 300 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్తు అందించేందుకు అవసరమైన సోలార్ ప్యానల్స్ కోసం పోస్టల్ సబ్, బ్రాంచ్ ఆఫీసుల్లో లబ్ధిదారులు పేర్లు నమోదు చేసుకోవాలని అరకు సబ్ డివిజన్ ఐపీవో బి.ఉపేంద్ర అన్నారు. గ్రామాలకు సమీపంలో ఉన్న పోస్టల్ కార్యాలయాల్లో పేర్లు నమోదు చేసుకోవాలని చెప్పారు. 150 యూనిట్ల విద్యుత్ వినియోగానికి 2 కిలోవాట్ల సామర్థ్యం ఉన్న సోలార్ ప్యానల్లను రూ.55వేల నుంచి రూ.65 వేల వరకు అంచనా వ్యయం ఉంటుందని, అందుకే కేంద్ర ప్రభుత్వం రూ.30వేల వరకు రాయితీ కల్పిస్తుందన్నారు. సోలార్ ప్యానల్స్ కావలసిన పోస్టల్ కార్యాలయంలో సంప్రదించాలని ఆయన కోరారు.

శభాష్ వలంటీర్



కేజీహెచ్‌లో చికిత్స పొందుతున్న అంబలమ్మకు పింఛన్‌ను అందజేస్తున్నవలంటీర్ బాలవైకుంఠం

పెదబయలు: గోమంగి సచివాలయం పరిధిలోని కుమ్మరివీధికి చెందిన గోమంగి అంబలమ్మ(80) తన ఇంటి సమీపంలో వెళ్తుండగా జారిపడడంతో కాలు విరిగింది. ఈ మేరకు స్థానికులు హుటాహుటిన పాడేరు జిల్లా ఆస్పత్రికి అక్కడి నుంచి విశాఖపట్నం కేజీహెచ్‌కు తరలించారు. విషయాన్ని తెలుసుకున్న గ్రామ వలంటీర్ లోచలి బాలవైకుంఠం కేజీహెచ్‌కు వెళ్లి అంబలమ్మకు ప్రభుత్వం మంజూరు చేసిన పింఛన్ సొమ్మును అందజేశారు. ఈ సందర్భంగా ఆమె సీఎం జగన్‌మోహన్‌రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. గ్రామ వలంటీర్ బాలవైకుంఠం సేవలను కొనియాడి అభినందిచారు.

అగ్ని ప్రమాద బాధిత కుటుంబానికి సాయం



బాధిత కుటుంబానికి ఆర్థిక సాయాన్ని అందిస్తున్న పాడేరు అసెంబ్లీ నియోజకవర్గ సమన్వయకర్త విశ్వేశ్వరరాజు

గూడెంకొత్తవీధి: దామనాపల్లి గ్రామంలో ఇటీవల జరిగిన సంఘటనలో విద్యుత్ షార్ట్‌సర్క్యూట్ వల్ల వార్డు సభ్యురాలు మాతే సోములమ్మ ఇల్లు దగ్ధమైంది. ప్రమాదంలో ఆస్తినష్టంతో ఆమె సర్వం కోల్పోయింది. కష్టాల్లో ఉన్న ఈ కుటుంబానికి పాడేరు అసెంబ్లీ నియోజకవర్గ సమన్వయకర్త మత్స్యరాస విశ్వేశ్వరరాజు భరోసా ఇచ్చారు. తామున్నామంటూ ఆ కుటుంబానికి చేయూత నందించారు. బాధిత కుటుంబాన్ని ఆయన శుక్ర వారం పరామర్శించి ఆర్థిక సాయమందించి ధైర్యం చెప్పారు. చింతపల్లి జెడ్పీటీసీ సభ్యుడు బాలయ్య, ఎంపీటీసీ సభ్యుడు భీమరాజు, ఏఎంసీ చైర్మన్ ఐర్మియ, పార్టీ జిల్లా కార్యదర్శి గిరిప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

భూసార పరీక్షలపై అవగాహన



మట్టి నమూనాలపై విద్యార్థులకు అవగాహన కల్పిస్తున్న సిబ్బంది

మారేడుమిల్లి : స్థానిక ఏకలవ్య మోడల్ రెసిడెన్షియల్ పాఠశాల విద్యార్థులకు భూసార పరీక్షలపై అవగాహన సదస్సు శుక్రవారం నిర్వహించారు. తూర్పుగోదావరి జిల్లా ఆత్మ ప్రాజెక్ట్ అధికారిని జ్యోతిర్మయి విద్యార్థులకు భూసార పరీక్షలపై అవగాహన కల్పించి, మట్టి నమూనాలు తీసే విధానం, వాటి వల్ల ఉపయోగాలు తదితర అంశాలను విద్యార్థులకు వివరించారు. రంపచోడవరం మండలం పందిరిమామిడి కృషి విజ్ఞాన కేంద్రం శాస్త్రవేత్త క్రాంతి కుమార్ మాట్లాడుతూ మట్టిలో ఉండే పోషకాలు మొక్కలు, పంటలకు ఉపయోగపడే విధానాన్ని వివరించారు. రంపచోడవరం, మారేడుమిల్లి ఏకలవ్య పాఠశాల ప్రిన్సిపాళ్లు అరుణా కుమారి, విట్టల్, ఏవోలు వెంకటేశ్వర్లు, కె.లక్ష్మణరావు, డాక్టర్ వైఎస్సార్ ల్యాబ్ అధికారి సత్యదేవి, ఆత్మ వీఏలు ప్రసాద్, మురళి, సిదార్థ, ఏఈవోలు హనుమంతరావు, రాజేంద్రప్రసాద్, తధితరులు పాల్గొన్నారు.

గ్రామాల్లో సీడీపీవో పర్యటన

కొయ్యూరు: మండలంలోని చీడిపాలెం పంచా యతీ పలకజీడి, యూ.చీడిపాలెం అంగన్‌వాడీ కేంద్రాలను సీడీపీవో విజయకుమారి శుక్రవారం సందర్శించి, రికార్డులు తనిఖీ చేశారు. అనంతరం ఆమె గ్రామాల్లో పర్యటించి ఇంటింటికీ వెళ్లి అంగన్ వాడీ కేంద్రాల ద్వారా అందుతున్న సేవలపై ఆరా తీశారు. వైఎస్సార్ సంపూర్ణ పోషన్ కిట్లు , బాలా మృతం తదితర పోషకాహారాల పంపిణీ గురించి అడిగి తెలుసుకున్నారు. అంగన్‌వాడీ కేంద్రాల ద్వారా ప్రభుత్వం అందిస్తున్న పౌష్టికాహా రాన్ని సక్రమంగా పంపిణీ చేయాలని, అందుబాటులో ఉండి సేవలందించాలని సూచించారు. అంగన్‌వాడీ కేంద్రాల్లో ప్రీ స్కూల్ బోధన కొనసాగించా లని ఆదేశించారు. ఆమె వెంట సూపర్‌వైజర్లు మహాలక్ష్మి, కొండమ్మ, జ్యోతి తదితరులున్నారు.

రోడ్ షో పోస్టర్ ఆవిష్కరణ



రోడ్ షో పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న నాయకులు

వీఆర్ పురం: మండలంలో ఈనెల 6న నిర్వహించనున్న వైఎస్సార్‌సీపీ రోడ్ షోను పార్టీ ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు విజయవంతం చేయాలని అడ్డతీగల సొసైటీ అధ్యక్షుడు తోట రాజేశ్వరరావు పిలుపునిచ్చారు. రేఖపల్లిలోని పార్టీ మండల కన్వీనర్ మాదిరెడ్డి సత్తిబాబు గృహంలో శుక్రవారం నిర్వహించిన కార్యకర్తల సమావేశంలో పాల్గొన్నారు. ఆయన మాట్లాడుతూ ఎమ్మెల్యే నాగులపల్లి ధనలక్ష్మి, ఎమ్మెల్సీ అనంతబాబు ఆధ్వర్యంలో నిర్వహించనున్న రోడు షో వీఆర్ పురంలో 6న మధ్యాహ్నం 1 గంటకు ప్రారంభమవుతుందని, రేఖపల్లి, పెద్దమట్టపల్లి, చింతరేగుబల్లి గ్రామాల మీదుగా సాగుతుందన్నా రు. ఈ సందర్భంగా రోడ్ షో పోస్టర్‌ను ఆవిష్కరించారు. పార్టీ మండల కన్వీనర్ మాది రెడ్డి సత్తిబాబు, జేసీఎస్ మండల ఇన్‌చార్జి సత్యనారాయణ, ఎస్సీ, ఎస్టీ విజిలెన్స్ మానీటరింగ్ కమిటీ సభ్యుడు చిక్కాల బాలు, సర్పంచ్‌లు పిట్టా రామారావు, ముట్ల బాలరాజు, నాయకులు శ్రీనివాస్, గంగులు, మురళి, రాజు, నరేష్, వెంగళరావు, కాంతారావు, ఉమ , జయరాజ్, రాజారావు, నాగేశ్వరరావు, సాయి, లక్ష్మణరావు తదితరులు పాల్గొన్నారు.

పేదల అభ్యున్నతే జగనన్న ధ్యేయం



బొంగరంలో పర్యటిస్తున్న అరకు అసెంబ్లీ సమన్వయకర్త రేగం మత్స్యలింగం



బాబుశాలలో గిరిజనులతో మాట్లాడుతున్న వైస్ ఎంపీపీ భాగ్యవతి

పెదబయలు: పేదల అభ్యున్నతే ధ్యేయంగా సీఎం జగన్‌మోహన్‌రెడ్డి సుపరిపాలన అందిస్తున్నారని అరకు అసెంబ్లీ సమన్వయకర్త రేగం మత్స్యలింగం అన్నారు. బొంగరం పంచాయతీ బొంగరం,పోతులగరువు, లింగేటి పంచాయతీ మగ్గంవీధి, కరకవీధి, డబ్బువీధి, గోమంగి, గుల్లేలు, లక్ష్మీపేట, అడుగులపుట్టు, అల్లంపుట్టు, సీకరి ప్రాంతాల్లో ఆయన శుక్రవారం పర్యటించారు. ఆయన మాట్లాడతూ పార్టీలకతీతంగా పారదర్శకంగా అన్ని వర్గాలకు జగనన్న ప్రభుత్వం సంక్షేమ పథకాలు అందిస్తోందన్నారు. శివారు గ్రామాల్లోనూ మౌలిక సదుపాయల కల్పించిందన్నారు. మరింత ప్రజా సంక్షేమం, అభివృద్ధి కోసం జగన్‌మోహన్‌రెడ్డిని మళ్లీ ముఖ్యమంత్రిగా చేయాలని, వైఎస్సార్‌సీపీకి ఓటు వేసి గెలిపించాలని కోరారు. అనారోగ్యంతో ఉన్న బొంగరం మాజీ సర్పంచ్ ప్రసాద్ నాయుడును పరామర్శించారు. రాష్ట్ర ఆగ్రో డైరెక్టర్ వనల్బ సన్యాసి, మండల పార్టీ అధ్యక్షుడు ఆనందరావు, మండల జేసీఎస్ కన్వీనర్ అజయ్‌కుమార్, మార్కెట్ యార్డ్ డైరెక్టర్ ధనలక్ష్మీ, నాయకులు గంగాభవానీ, కొండబాబు, అప్పలరాజు, కనకరాజు, కామేశ్వరరావు, నాయుడు పాల్గొన్నారు.

ముంచంగిపుట్టు: బాబుశాల పంచాయతీ మొండిగుమ్మ, ఏడు కొండలబంధ, దమ్ముకులాడీ, మత్స్యపురం, కాంగ్రంగివలసలో వైస్ ఎంపీపీ భాగ్యవతి పర్యటించారు. రానున్న ఎన్నికల్లో వైఎస్సార్‌సీపీకీ ఓటు వేయాలని కోరారు. సర్పంచ్ బంగారమ్మ, ఎంపీటీసీలు సుబ్బలక్ష్మీ, పార్వతమ్మ, నేతలు కొండలరావు, పద్మరావు, జయదేవ్, సన్యాసిరావు ,బాబురావు, తిరుపతిరావు, అప్పారావు, రాజారావు తదితరులు పాల్గొన్నారు.

ముమ్మరంగా పింఛన్ల పంపిణీ

పెదబయలు: మండల వ్యాప్తంగా శుక్రవారం తెల్లవారుజాము నుంచి ముమ్మరంగా పింఛన్ల పంపిణీ జరిగిందని, సాయంత్రానికి 71 శాతం పూర్తయినట్టు ఎంపీడీవో వి.విగ్గిన్స్ తెలిపారు. మండల వ్యాప్తంగా 6279 మందికి గాను 4280 మంది లబ్ధిదారులకు పింఛన్ అందజేశామని, త్వరలో పూర్తి చేస్తామన్నారు. పింఛన్ల పంపిణీకు గాను ప్రభుత్వం మొత్తం రూ.1,95,08,500లు మంజూరు చేసిందన్నారు.

రాజవొమ్మంగి: మండలవ్యాప్తంగా శుక్రవారం 48 శాతం పింఛన్ల పంపిణీ జరిగినట్టు ఎంపీడీఓ ఎల్.యాదగిరీశ్వరరావు తెలిపారు. మండలంలో మొత్తం 6,625 మంది ఉండగా 3,162 మందికి పింఛన్ సొమ్ము అందజేశామని, మిగిలిన వారికి శనివారం పూర్తి చేస్తామన్నారు. పింఛన్ల పంపిణీకు గాను ప్రభుత్వం మొత్తం రూ. 1.96కోట్ల నగదు విడుదల చేసిందన్నారు.

ప్రజా అవసరాల పనులకు ప్రాధాన్యం



టాయ్‌లెట్లను ప్రారంభిస్తున్న సర్పంచ్ సీత

మోతుగూడెం: మోతుగూడెం మార్కెట్ వద్ద నూతనంగా నిర్మించిన మరుగుదొడ్లను సర్పంచ్ ఆకేటి సీత శుక్రవారం ప్రారంభించారు. ప్రయాణికుల సౌకర్యార్థం నిర్మించామని, ఈ మరుగుదొడ్లకు 24 గంటల నీటి సరఫరాను ఏపీ జెన్‌కో అధికారులు కల్పించినట్టు చెప్పారు. ప్రజా అవసరాల పనులకు ప్రాధాన్యమిస్తున్నట్టు తెలిపారు. ఏపీ జెన్‌కో ఈఈ బాలకృష్ణ, ఏడీఈ కొండబాబు, జెడ్పీటీసీ సభ్యుడు మురళి, రామలింగారెడ్డి, రాజు, కృష్ణ , ఉప సర్పంచ్ మీనా సుజాత, శ్రీను, వేగిరాజ, పార్వతి, శ్రీదేవి పాల్గొన్నారు.

పేకాటరాయుళ్ల అరెస్టు

ఎటపాక: గుండాల -పురోషోత్తపట్నం మధ్య జామాయిల్ తోటలో పేకాట ఆడుతున్నట్టు విశ్వసనీయ సమాచారం జిల్లా ఎస్పీ ఉత్తర్వుల ప్రకారం చింతూరు ఏఎస్పీ ఆదేశాల మేరకు ఎటపాక సీఐ పర్యవేక్షణలో ఎస్ఐ పార్థసారధి సిబ్బందితో శుక్రవారం దాడి చేశారు. పేకాడుతున్న ఐదుగురు కె.రాజేష్, దుర్గా ప్రసాద్, యు.రాజేష్, జి.శివకుమార్, వెంకటేష్‌లను అదుపులో తీసుకొని అరెస్టు చేసి వారి నుంచి రూ.8వేల నగదు, పేకముక్కలను స్వాధీనం చేసుకున్నట్టు ఎస్ఐ పార్థసారధి చెప్పారు.